
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఎన్టీఆర్ కృష్ణా
గురువారం 19 జూన్ 2025 పేజీలు 8



# యోగా విజేతల స్ఫూర్తి.. యోగాంధ్ర దీప్తి




- ఘనంగా రాష్ట్రస్థాయి యోగా పోటీల విజేతలకు బహుమతుల ప్రదానోత్సవం
- 15 కేటగిరీల పోటీల్లోని 193 మంది విజేతలకు సత్కారం
- యోగా జీవన విధానంలో అంతర్భాగం కావాలనేదే యోగాంధ్ర లక్ష్యం
- గౌరవ ప్రధాని, గౌరవ ముఖ్యమంత్రి కృషితో యోగాకు విశేష ప్రాచుర్యం
- రాష్ట్ర పర్యాటక ప్రాంతాల ఔన్నత్యమూ సరిహద్దులు దాటింది
- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్
- థీమాటిక్ ఫ్లోటింగ్ యోగాలో ప్రపంచ రికార్డు సాధించిన ఎన్టీఆర్ జిల్లాకు ప్రత్యేక అభినందనలు తెలియజేసిన మంత్రి

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, జూన్ 18, మేజర్ న్యూస్** : భారతదేశానికి మాత్రమే సొంతమైన అద్భుతమైన, సాంస్కృతిక వారసత్వ సంపదను ప్రతిఒక్కరికీ చేరువచేసి ప్రజల జీవన విధానంలో యోగాను అంతర్భాగం చేసుకునేలా అవగాహన కల్పించేందుకు, ప్రోత్సహించేందుకు యోగాంధ్ర మాసోత్సవాలను ప్రభుత్వం నిర్వహిస్తోందని, యోగా పోటీల్లో విజేతలుగా నిలిచిన వారి స్ఫూర్తి, యోగా విశిష్టతను మున్ముందుకు తీసుకెళ్లే దిక్సూచి అని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. బుధవారం నగరంలోని తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో 11వ అంతర్జాతీయ మిగతా 2లో...

సోషల్ మీడియా సందేశానికే స్పందించిన ఈవో
తిరునాళ్లు, అవకతవకలకు ...

## ఎందుకు స్పందించలేదు?



**పెనుగంచిప్రోలు జూన్ 18 మేజర్ న్యూస్** : శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ఆలయంలో గత నాలుగు రోజుల క్రితం జరిగినటువంటి చిన్న సమావేశంపై సోషల్ మీడియా గ్రూపులో వచ్చిన సందేశానికి స్పందించిన ఆలయ ఈవో అమ్మవారి పెద్ద తిరణాల, చిన్న తిరణాలలో అనేక అవకతవకలపై సాక్షాత్తు ఆలయ చైర్మన్ కమిషనర్‌కు ఇచ్చిన ఫిర్యాదుపై ఎందుకు స్పందించలేదని భక్తులు ప్రజలు విమర్శిస్తున్నారు. అమ్మవారి యొక్క పసుపు కుంకాల బండ్లు ఆగమశాస్త్రం మిగతా 2లో...

# యోగా సాధన
## ఆర్థిక పురోగతికీ మార్గం



- ప్రజల ఆరోగ్యం బాగుంటే పొదుపు పెరుగుతుంది
- బ్యాంకర్లు యోగ సాధనను విస్తృతంగా ప్రచారం చేయాలి
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

వివరాలు 6లో





## డ్రోన్ల వినియోగం రైతులకు ఒక వరం

### జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** వ్యవసాయంలో డ్రోన్ల వినియోగం రైతులకు ఒక వరం లాంటిదని వాటిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ రైతులకు పిలుపునిచ్చారు. బుధవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్లో సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మతో కలిసి మోపిదేవి మండలానికి చెందిన ఇరువురు రైతులకు దాదాపు పది లక్షల రూపాయల విలువచేసే డ్రోన్లను 80 శాతం రాయితీతో అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద రైతులకు 80 శాతం రాయితీతో మిగతా 6లో

# యోగా విజేతల స్ఫూర్తి.. యోగాంధ్ర దీప్తి










**(మొదటిపేజీ తరువాయి)**

యోగా దినోత్సవ రాష్ట్రస్థాయి యోగా పోటీల విజేతలకు బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఇబ్రహీంపట్నం మండలం, గుంటుపల్లి డాన్‌బాస్కో స్కూల్‌లో ఈ నెల 16, 17, 18వ తేదీల్లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో 15 కేటగిరీల్లో 42 అంశాల్లో 526 మంది పాల్గొనగా 193 మంది విజేతలుగా నిలిచారు. ఆసనాల ప్రదర్శన, సూర్య నమస్కారాల ఛాలెంజ్, కళాత్మక యోగా, యోగా సాంగ్, యోగా పెయింటింగ్, యోగా స్కిట్, యోగా క్విజ్, యోగా ఎస్సే, యోగా షార్ట్ ఫిల్మ్, యోగా ఫొటోగ్రఫీ ఇలా వివిధ అంశాల్లో జరిగిన పోటీల్లో రాష్ట్రం నలుమూల నుంచి పాల్గొని విజేతలుగా నిలిచిన వారికి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, పర్యాటకం, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్.. ఆయుష్ డైరెక్టర్ కె.దినేష్ కుమార్, సెకండరీ హెల్త్ డైరెక్టర్ ఎ.సిరి, జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ తదితరులతో కలిసి బహుమతులు అందజేసి, అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ గ్రామ, మండల, జిల్లా, చివరిగా రాష్ట్ర స్థాయిలో పోటీల్లో పాల్గొని విజేతలుగా నిలిచిన ప్రతిఒక్కరికీ అభినందనలు తెలియజేస్తున్నానని.. రాష్ట్రస్థాయి పోటీల్లో 38 మంది అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం జిల్లాల నుంచే ఉన్నారని.. అత్యంత పారదర్శకంగా పోటీలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. గౌరవ ప్రధాని కృషితో నేడు యోగా ప్రపంచంలో దాదాపు 175 దేశాలకు చేరువైందని, కెనడాలో జీ7 శిఖరాగ్ర సదస్సులో తీరికలేకున్నా గౌరవ ప్రధానమంత్రి అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పెద్దఎత్తున ప్రజలు పాల్గొనలాంటూ పిలుపునిచ్చారంటే ఆయన తపన అర్థమవుతోందన్నారు. గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి మరో అడుగు ముందుకేసి నభూతో నభవిష్యతి తీరుగా యోగాంధ్ర మాసోత్సవాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించి, యోగాకు విశేష ప్రాచుర్యం కల్పిస్తున్నారన్నారు. రెండు కోట్ల మంది రిజిస్ట్రేషన్లను లక్ష్యంగా చేసుకుంటే ఏకంగా అది రెండు కోట్ల 30 లక్షలకు చేరిందని వివరించారు. యోగాంధ్రలో భాగంగా 103 పర్యాటక ప్రాంతాల్లోనూ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి, ఆయా ప్రదేశాల ఔన్నత్యాన్ని ప్రపంచ దేశాలకు చాటిచెప్పామని, వైద్య పర్యాటకాన్ని కూడా పెద్దఎత్తున ప్రోత్సహించనున్నట్లు వెల్లడించారు. వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర సాకారానికి, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారత్‌ను నెం.1గా నిలిపేందుకు యోగా అద్భుతమైన మార్గం వేస్తుందనడంలో సందేహం లేదని మంత్రి పేర్కొన్నారు. యోగాంధ్ర కార్యక్రమాలను వినూత్నంగా నిర్వహిస్తూ ఎన్‌టీఆర్ కలెక్టర్ డా. జి.లక్ష్మీశ నేతృత్వంలోని జిల్లా అధికార యంత్రాంగం థీమాటిక్ ఫ్లోటింగ్ యోగా ప్రపంచ రికార్డు సాధించినందుకు గర్వంగా ఉందని, ఇందులో భాగస్వాములైన ప్రతిఒక్కరికీ అభినందనలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

**యోగాంధ్ర.. ఓ గొప్ప క్రతువు: మంత్రివర్యులు కందుల దుర్గేష్**

యోగాంధ్ర మాసోత్సవాలు ఓ గొప్ప క్రతువని.. ఒక్క రోజుకే పరిమితం చేయకుండా యోగా గొప్పతనాన్ని ప్రజలందరికీ వివరించి, అన్ని వర్గాల ప్రజల జీవితంలో భాగం చేసుకునేలా రాష్ట్ర ప్రభుత్వం కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. మానసిక ప్రశాంతత ఉంటే చేసే పని ఏదైనా మంచి ఫలితాలు వస్తాయని.. శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం యోగాతో సొంతమవుతుందన్నారు. భవిష్యత్తు బంగారుమయం కావడానికి యోగా దోహదపడుతుందనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. ఐరోపా దేశాల్లో సైతం మన భారతీయ యోగా, వెల్‌నెస్‌కు మంచి పేరుందని.. ఇటీవల తన పర్యటనలో గుర్తించినట్లు మంత్రివర్యులు తెలిపారు. గౌరవ ప్రధాని యోగాలో విశ్వగురు అని పేర్కొన్నారు. ఆయుష్ డైరెక్టర్ కె.దినేష్ కుమార్ మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి ఆదేశాలతో కష్టమైనా సరే చాలా ఇష్టంతో యోగా పోటీలు నిర్వహించామని.. జూనియర్, యంగ్, సీనియర్ విభాగాల్లో పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. నాలుగు లక్షల మందికిపైగా గ్రామస్థాయిలో పాల్గొనగా.. రాష్ట్రస్థాయి పోటీలకు 526 మంది అర్హత సాధించగా, 193 మంది విజేతలుగా నిలిచారన్నారు. ఈ నెల 21న విశాఖలో జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవంలో గౌరవ ప్రధానితో కలిసి ఆసనాలు వేసే కార్యక్రమంలో విజేతలు పాల్గొంటారన్నారు. నేడు విజేతలుగా నిలిచిన వారు యోగాను ముమ్ముందుకు తీసుకెళ్లేందుకు టార్చ్ బేరర్స్ అని, ఇది ఆరంభం మాత్రమేనని పేర్కొన్నారు. ఇదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా యోగా పోటీలు నిర్వహించిన విధానాన్ని సెకండరీ హెల్త్ డైరెక్టర్ ఎ.సిరి వివరించారు.



**ఇది ఈవెంట్ కాదు.. మూవ్‌మెంట్: కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

యోగాంధ్ర అనేది ఒక ఈవెంట్ కాదని.. ఓ గొప్ప ఉద్యమం అని గౌరవ ప్రధాని, గౌరవ ముఖ్యమంత్రి స్ఫూర్తితో యోగా ప్రతిఒక్కరికీ చేరువవుతోందని ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. రాష్ట్రంలోని మూలమూలకూ యోగా చేరువైందని, ప్రతిఒక్కరిలో యోగా ముద్ర పడిందని పేర్కొన్నారు. కళాత్మక యోగాతో యోగా గొప్పదనాన్ని చాటిచెప్పేందుకు నిర్వహించిన పోటీల్లో భాగంగా రాష్ట్రస్థాయి పోటీలు జిల్లాలో నిర్వహించడం జిల్లాకు గర్వకారణమని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ డా. డి.చంద్రశేఖర్, ఆయుష్ అధికారులు డా. వి.రాణి, డా. రామతల్లేహి, డా. రత్నప్రియదర్శిని తదితరులు పాల్గొన్నారు. విజేతలు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**వీర సైనికుల త్యాగాల స్మరణలో..**

ఆపరేషన్ సిందూర్‌లో ప్రాణత్యాగం చేసిన వీర సైనికుల త్యాగాలను స్మరించుకుంటూ కార్యక్రమంలో రెండు నిమిషాల మౌనం పాటించారు. అమరావతి యోగా అండ్ ఏరోబిక్స్ ఆధ్వర్యంలో ఆపరేషన్ సిందూర్ నేపథ్యంతో సాగిన కళాత్మక ప్రదర్శన ప్రేక్షకుల్లో దేశభక్తి స్ఫూర్తిని నింపింది. మన వీర సైనికుల పోరాట పటిమ, దేశం కోసం ప్రాణాలర్పించిన సైనికుల త్యాగాలను గుర్తుచేస్తూ సాగిన ప్రదర్శన ప్రతిఒక్కరి మనసులను కదిలించింది. కార్యక్రమంలో భాగంగా ప్రజ్ఞా యోగా – ఆర్ట్ ఆఫ్ లివింగ్ ప్రదర్శనతో పాటు విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.




# సోషల్ మీడియా సందేశానికే స్పందించిన ఈవో

## అమ్మవారి పెద్ద చిన్న తిరునాళ్లు, అవకతవకలకు ఎందుకు స్పందించలేదు.....?

పెనుగంచిప్రోలు: జూన్ 18 మేజర్ న్యూస్ : శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ఆలయంలో గత నాలుగు రోజుల క్రితం జరిగినటువంటి చిన్న సమావేశంపై సోషల్ మీడియా గ్రూపులో వచ్చిన సందేశానికి స్పందించిన ఆలయ ఈవో అమ్మవారి పెద్ద తిరణాల, చిన్న తిరణాలలో అనేక అవకతవకలపై సాక్షాత్తు ఆలయ చైర్మన్ కమిషనర్ కు ఇచ్చిన ఫిర్యాదుపై ఎందుకు స్పందించలేదని భక్తులు ప్రజలు విమర్శిస్తున్నారు. అమ్మవారి యొక్క పసుపు కుంకాల బండ్లు ఆగమశాస్త్రం ప్రకారం ఏర్పాటు చేయకపోవడం వల్ల అమ్మవారి దేవాలయ ప్రాంగణంలో యువకుడు చనిపోవడం, అమ్మవారి పసుపు కుంకాలు నేలపాలు కావడానికి కారకులైన ఆలయ ఈవో కిషోర్, ఏ ఈ రమలను వెంటనే ఈ ఆలయం నుండి ట్రాన్స్ఫర్ చేయాలని భక్తుల కోరుతున్నారు. ఆలయంలో కింద స్థాయి సిబ్బంది ఐక్యతగా ఉండాలన్న చిన్న సమావేశం ఏర్పాటు చేసుకున్నందుకే స్పందించి ఈవో వారికి షోకాజు నోటీసులు జారీ చేయడం జరిగింది. వీరి తప్పిదాలకు అమ్మవారి కళ్యాణంలో జరిగిన అవకతవకులకు వీరికి ఎలాంటి సోకాజు నోటీసులివ్వాలో దేవాదాయ కమిషనర్ కే తెలుసు.

దేవాదాయ కమిషనర్ కు ఆలయ ఈవో ఎఈ లకు మధ్య ఉన్నటువంటి సంబంధం ఏమిటి అతనిపై అనేక ఆరోపణలు ఉన్నాయని సాక్షాత్తు చైర్మన్ లేఖ అందజేసినా ఆ లేఖకు స్పందన ఎందుకు లేదు ఆమ్యాన్యాల ఏమైనా అందుతున్నాయా అని భక్తులు ప్రజల అనుమానం. ఈవో పై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు అని ప్రజలు బాహుటంగానే విమర్శిస్తున్నారు. ఇటీవల ఈవో ఆలయంలో సిబ్బందిపై పౌరుష పదజాలం ఉపయోగిస్తూ కించపరిచే పదాలు కూడా అనడంలో కొంతమంది మనసునొచ్చుకొని ఇక్కడ నుండి ట్రాన్స్ఫర్ అయ్యారని వినికిడి. అదేవిధంగా ఇక్కడ పని చేస్తున్న సిబ్బంది కూడా మాకు ఈ కర్మ ఏమిటి అని ప్రశ్నిస్తున్నారు. అనరాని మాటలు అంటూ ప్రతి చిన్న విషయానికి కూడా బూతుల పురాణం వాడుతున్నారనేది నగ్నసత్యం. దీనిపై ప్రిన్సిపల్ సెక్రెటరీ దేవదాయ శాఖ కమిషనర్ వెంటనే పరిశీలన చేయాలని సంబంధిత ఆలయ ఉద్యోగులను ఏకాంతంగా చర్చలు జరిపితే ఆలయంలో ఉన్నటువంటి స్వరూపం బయటపడుతుందని భక్తులు సిబ్బంది ప్రజలు అంటున్నారు. వెంటనే దేవాదాయ శాఖ యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టి సిబ్బందిద్వారా సమాచారాన్ని సేకరించి సంబంధిత అధికారులు పై చర్య తీసుకోవాలని ప్రజలు,సిబ్బంది, భక్తులు కోరుతున్నారు. ఆలకమండలని అవమాన పరుస్తూ ఆలయ ఉన్నతాధికారులు ఇద్దరు బయట రాజకీయ నాయకులతో లాబీయింగ్ చేస్తున్నారు. కొంతమంది పాత్రికేయుల సైతం ఆ రాజకీయ నాయకులు బెదిరింపు ధోరణిలో మాట్లాడటం కూడా జరిగింది అయినా ఆ పాత్రికేయులు ఎలాంటి ఉడత ఊపులకు బెదరకుండా అధికారులు తప్పులను ఎప్పటికప్పుడు పత్రిక ద్వారా ద్వారా ఎండగడుతున్నారు.



# వెంకట్రావు మృతదేహానికి పోస్టుమార్టం, అంత్యక్రియలు



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ జూన్ 18 :** హతుడు రేమల్లి వెంకట్రావు సోదరుడు గంగాధరరావు ఫిర్యాదు మేరకు గుడ్లవల్లేరు పోలీసు స్టేషనులో మంగళవారం కేసు నమోదైంది. బుధవారం గుడివాడ ఏరియా ఆస్పత్రిలో పోస్టుమార్టం నిర్వహించిన పోలీసులు మృతదేహంను కుటుంబ సభ్యులకు అప్పగించడంతో పసుభొట్లపాలెం స్వగృహానికి తరలించి, అనంతరం కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు, జిల్లా దళిత,మాలమహానాడు నాయకులు కోటే రామ్ నాథ్, పెగ్గెం ప్రసాద్, మేకల అనిల్, గోట్రు నాగబాబు, రేమల్లి ప్రసాద్, వైఎస్సార్సీపీ నాయకులు పాలేటి చంటి, పడమట సుజాత, గుదే రవి, మట్టా విక్టర్ లు, కార్యకర్తలు కన్నీటి నివాళులతో అంతిమ యాత్ర నిర్వహించారు.

వివరాల్లోకెళితే గుడ్లవల్లేరు మండలం, కౌతరం శివారు పసుభొట్లపాలెం నివాసి ట్రాక్టర్ డ్రైవర్ రేమల్లి వెంకట్రావు హఠాత్తుగా మంగళవారం తెల్లారేసరికి తన నివాసం సమీపంలోనే తలపై తీవ్ర గాయాలతో రక్తపు మడుగులో విగతజీవిగా ఉన్నాడు. స్థానికులు 100 కు డయల్ చేసిన సమాచారంతో గుడ్లవల్లేరు ఎస్ఐ సత్యనారాయణ, గుడివాడ రూరల్ సిఐ సోమేశ్వర రావు, డిఎస్పీ ధీరజ్ వినీల్ లు సంఘటనా స్థలానికి చేరుకుని, డాగ్ స్క్వాడ్, క్లూస్ టీమ్ లతో పరిశీలించి, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, మాలమహానాడు నాయకులను విచారించి, న్యాయం చేస్తామని హామీ యిచ్చి మృతదేహంను మంగళవారం మధ్యాహ్నం గుడివాడ ఏరియా ఆస్పత్రికి తరలించారు. అనంతరం ఫిర్యాదుతో కేసు నమోదుచేసిన గుడ్లవల్లేరు పోలీసులు అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నారు.

**ముమ్మాటికీ హత్యే :** రేమల్లి వెంకట్రావుది ముమ్మాటికీ హత్యేనన్న వాదనలు కుటుంబ సభ్యులు, బంధువులు, దళిత నాయకులు బలియంగా వినిపిస్తున్నారు. పోలీసులు నిస్పాక్షికంగా విచారణచేసి, హంతకులను కఠినంగా శిక్షించాలని కోరుతున్నారు. రాజకీయంగా, స్థానికంగాను గతంలో ఉన్న వివాదాల వల్లే రేమల్లి వెంకట్రావుని హతమార్చి వుండవచ్చన్న అనుమానాలు వ్యక్తం అవుతుండడంతో పోలీసులు ఆదిశగాను కొంతమంది రాజకీయ నేతలను స్టేషనుకు పిలిపించి విచారిస్తున్నట్లు తెలుస్తోంది. డిఎస్పీ ధీరజ్ ఆదేశాలతో సిఐ సోమేశ్వరరావు, ఎస్ఐ సత్యనారాయణ పలు పోలీసు బృందాలు ఏర్పాటుచేసి అనేక కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు తెలుస్తోంది.

## దివిసీమ ఉప్పెన సహాయక చర్యల్లో ప్రభాకర్ జీ పాత్ర మరువలేనిది : ఎమ్మెల్యే మండలి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** దివిసీమ ఉప్పెన సహాయక చర్యల్లో ప్రభాకర్ జీ పాత్ర మరువలేనిదని శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ అన్నారు. బుధవారం స్థానిక గాంధీక్షేత్రంలో సర్వోదయ నాయకుడు, మహాత్మాగాంధీ అనుచరుడు ప్రభాకర్ జీ వర్ధంతి కార్యక్రమం ఘనంగా జరిగింది.గాంధీ క్షేత్రం కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రభాకర్ జీ విగ్రహానికి ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి,శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1977లో దివిసీమ ఉప్పెన విషాద ఘటన సంభవించిన సమయంలో ఉప్పెన ప్రభావిత దివిసీమ గ్రామాలన్నీ వేలాది మృతదేహాలతో నిండి ఉన్న దశలో మృతుల సామూహిక అంత్యక్రియల నిర్వహణకు శవ సేన స్థాపించి ప్రభాకర్ జీ చేసిన సేవ చిరస్మరణీయం అన్నారు. అవనిగడ్డలో గాంధీ క్షేత్రం అధ్యక్షునిగా ప్రభాకర్ జీ చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే తనయుడు మండలి వెంకట్రామ్, గాంధీ క్షేత్రం ప్రధాన కార్యదర్శి మత్తి శ్రీనివాసరావు, దివిసీమ లలిత కళా సమితి ప్రధాన కార్యదర్శి కూనపరెడ్డి చంద్రశేఖర్, ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు, డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ్ ప్రసాద్, మాజీ ఎంపీపీ బండే కనకదుర్గ, ఎంపీటీసీ బొప్పన భాను పలువురు కూటమి నేతలు పాల్గొన్నారు.

## రేపు మెగా జాబ్ మేళా



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** స్థానిక ప్రభుత్వడిగ్రీ కళాశాల ఆవరణలో ఈనెల 20 వ తేదీ శుక్రవారం మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు క్లిన్ కారా ఫౌండేషన్ మేనేజింగ్ డైరెక్టర్ గుడివాక లక్ష్మీ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. అవనిగడ్డ నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ధ్యేయంతో ఈ మెగా జాబ్ మేళా ఏర్పాటు చేస్తున్నామని, ఈ జాబ్ మేళాలో వివిధ కంపెనీల్లో మేనేజర్, రిటైల్ సేల్స్ ఆఫీసర్, డేటా ఎంట్రీ ఆపరేటర్, టెక్నీషియన్, కెమిస్ట్, తదితర ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారన్నారు. ఎస్ఎస్సీ, ఇంటర్, ఐటీఐ, డిప్లమో, డిగ్రీ, బీటెక్ ఉత్తీర్ణులైన 35 ఏళ్లలోపు అభ్యర్థులు అర్హులన్నారు. శుక్రవారం ఉదయం శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ జాబ్ మేళా ను ప్రారంభిస్తారని, ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఇంటర్వ్యూలు కొనసాగుతాయని గుడివాక లక్ష్మీ తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు 9014333335 నంబర్ ని సంప్రదించాల్సిందిగా కోరారు.



## రోడ్డు ప్రమాదంలో పులిగడ్డ వాసి మృతి

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పులిగడ్డ గ్రామానికి చెందిన చిలపర్తి దినేష్(30) బుధవారం మధ్యాహ్నం చల్లపల్లి మండలం కప్తానుపాలెం సాయిబాబు గుడి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. బుధవారం మధ్యాహ్నం పులిగడ్డ నుండి చల్లపల్లి వెళుతుండగా చల్లపల్లి వైపు నుండి మోపిదేవి వైపు వస్తున్న లారీ దినేష్ బైకును ఢీకొనడంతో దినేష్ అక్కడికక్కడే మృతి చెందాడు. దినేష్ తండ్రి రాజు పులిగడ్డ పంచాయితీ ఎదురుగా వెల్డింగ్ షాప్ పెట్టకొని జీవనం కొనసాగిస్తున్నారు.ఆయనకు ఇరువురు కుమార్తెలుతో పాటు దినేష్ కుమారుడు కాగా గత సంవత్సరం దినేష్ భార్య మృతి చెందినది. దినేష్ మృతి చెందడంతో పులిగడ్డలో విషాదఛాయలు అలుముకున్నాయి ఈ సంఘటనపై చల్లపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దినేష్ మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం అవనిగడ్డ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

## టీ కొత్తపాలెంకి చెందిన వైసిపి గ్రామ నాయకుడుని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సింహాద్రి...



**నాగాయలంక మేజర్ న్యూస్:** మండలంలోని టి. కొత్తపాలెం గ్రామానికి చెందిన వైసీపీ గ్రామ పార్టీ నాయకులు పూషడపు అంకాలు, కుమారుడు ఇటీవల రోడ్డు ప్రమాదంలో ప్రమాదవశాత్తు గాయపడి హాస్పిటల్లో చికిత్స పొందిన అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న అంకాలు, కుమారుడిని బుధవారం వారి ఇంటి వద్ద పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితుల గు రించి అడిగి తెలుసుకొని ధైర్యంగా ఉండాలని అవనిగడ్డ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త సింహాద్రి రమేష్ బాబు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బోగాది శేషగిరిరావు, మాజీ కాపు కార్పొరేషన్ డైరెక్టర్ మద్ది చిన్న, బిరంకుల పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు తోట సాయిబాబు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపిన 50 మందికి జరిమానా

**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** బుధవారం 6వ ట్రాఫిక్ పోలీసు వారు మొత్తం 50 కేసులలో మద్యం సేవించి వాహనములు నడిపే చోదకులను ఏడవ ఆడిషనల్ జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ (రైల్వే కోర్టు) కోర్ట్ లో ప్రవేశపెట్టగా, గౌరవ న్యాయమూర్తి ఆర్.వి.ఎస్.శర్మ మొత్తం 50 మందికి ఒక్కొక్కరికి రూ.10,000/- చొప్పున రూ.5,00,000/-, జరిమానా విధించడం జరిగింది. ప్రతి రోజు ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించి పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుంది. కాబట్టి వాహన చోదకులు ట్రాఫిక్ నియమ నిబంధనలు, మోటార్ వాహన చట్టాలను పాటిస్తూ సురక్షితంగా ప్రయాణం చేయాలని పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్. తెలియజేయటం జరిగింది.



## ఐఐటీ మద్రాస్‌తో శామ్సంగ్ ఆర్ అండ్ డి ఇన్స్టిట్యూట్ అవగాహన ఒప్పందం

**విజయవాడ, జూన్ 18, మేజర్ న్యూస్ :** శామ్‌సంగ్ ఆర్ అండ్ డి ఇన్స్టిట్యూట్, నోయిడా సహకార పరిశోధనలను నడపడానికి, సాంకేతిక అభివృద్ధిని వేగవంతం చేయడానికి, భవిష్యత్తు సిద్ధంగా ఉన్న ప్రతిభను పెంపొందించడానికి ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మద్రాస్ (ఐఐటి మద్రాస్)తో అవగాహన ఒప్పందం ద్వారా పరిశ్రమ-విద్యాసంస్థల నిబద్ధతను మరింత పెంచింది. భారతీయ భాషలు, హెల్త్‌టెక్, జనరేటివ్ ఏఐ వంటి అభివృద్ధి చెందుతున్న రంగాల కోసం ఏఐలో మార్గదర్శక పురోగతులపై ఈ భాగస్వామ్యం దృష్టి సారిస్తుంది, మేక్ ఇన్ ఇండియా, డిజిటల్ ఇండియా దృష్టికి అనుగుణంగా బలమైన ఆవిష్కరణ పర్యావరణ వ్యవస్థను నిర్మించడానికి శామ్సంగ్ నిబద్ధతను బలోపేతం చేస్తుంది.

## కోటేశ్వరమ్మకు టీడీపీ నాయకుల పరామర్శ



**నందిగామ, జూన్ 18, మేజర్ న్యూస్:** పట్టణ తెలుగు మహిళ నాయకురాలు తివిరగాని కోటేశ్వరమ్మ మోకాలికి చికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్నారు. వీరిని టిడిపి నాయకులు ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నందిగామ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వీరంకి వీరాస్వామిన్, విజయ డైరీ డైరెక్టర్ నెలకుదుటి నాగేశ్వరరావు, ఎన్టీఆర్ అభిమాన సంఘం అధ్యక్షులు వడ్డేల్లి సాంబశివరావు, యూనిట్ ఇన్చార్జ్ వెల్పుల బిక్షాలు, తోటకూర సూర్యనారాయణ, రాష్ట్ర బీసీ సెల్ కార్య నిర్వాహ కార్యదర్శి మనబోతుల శ్రీరామ, బీసీనాయకులు అన్నం బుచ్చిబాబు,నాగ శ్రీను, మల్ల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## తెలంగాణ సీఎంని కలిసిన ఇందిరా హౌసింగ్ సొసైటీ సభ్యులు



**విజయవాడ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డిని ఇందిరా హౌసింగ్ సొసైటీ సభ్యులు హైదరాబాద్‌లో బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. సభ్యుల్లో ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన ప్రజా ప్రతినిధులు, పలువురు నాయకులు హాజరయ్యారు. వారిలో మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ, సీడబ్ల్యూసీ సభ్యులు గిడుగు రుద్రరాజు, తెదేపా నాయకులు పద్మరాజు, మాజీ ఎమ్మెల్సీ జెల్లి విల్సన్, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి ఉన్నారు. ఈ సందర్భంగా హౌసింగ్‌కి సంబంధించిన అంశాలపై సీఎం రేవంత్ రెడ్డితో చర్చించినట్లు గిడుగు రుద్రరాజు తెలిపారు.

## మహిళా మృతి కేసు కొట్టివేత..

### మచిలీపట్నం కోర్టు తీర్పు

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ప్రేలుడు పదార్థాల వలన మహిళ మృతి చెందిందని మరో మహిళపై పెట్టిన కేసును కొట్టివేస్తూ మచిలీపట్నం రెండవ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎం. దేవస్య దీపిక బుధవారం తీర్పు చెప్పారు..ఇన గుదురు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉలింగపాలెం చెందిన మహిళకు దీపావళి సామాన్లు తయారు నిమిత్తం కొజ్జిలిపేటకు చెందిన అంబుల హేమలత 45 అనే మహిళ పేలుడు పదార్థాలను సరఫరా చేసిందని, మందుగుండు సామాగ్రి తయారీలో ప్రమాదం వశాత్తు జరిగిన ప్రమాదంలో మహిళ చనిపోవడానికి అంబుల హేమలత కారణమని 2020 డిసెంబర్ 11వ తారీఖున ఇనగుదురు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసును అప్పటి సబ్ ఇన్స్పెక్టరు జి. వెంకటేశ్వర్ రెడ్డి దర్యాప్తు చేసి 16 మంది సాక్షులతో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. కేసు విచారణలో నిందితురాలు అంబుల హేమలతపై నేరం రుజువు చేయడానికి ప్రాసిక్యూషన్ తగిన సాక్షాధారాలు ప్రవేశపెట్టలేకపోవడంతో కేసు కొట్టివేస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు. ఈ కేసులో నిందితురాలు అంబుల హేమలత తరఫున లంకిశెట్టి బాలాజీ న్యాయవాదిగా వ్యవహరించారు.



## సామాజిక సమస్యలపై ఉద్యోగ సంఘాలూ గళం విప్పాలి

### రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఉద్యోగ సంఘాలు సమాజాభివృద్ధి కోసం తమ వంతు కృషి చేయాలని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పిలుపునిచ్చారు. పౌరుల సమస్యల పరిష్కారంలో ఉద్యోగులు తమ వంతు బాధ్యతగా పని చేయాలన్నారు. ఎక్సైజ్ గెజిటెడ్ అధికారుల సంఘం నూతన కార్యవర్గ సభ్యులు రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్రను సచివాలయంలోని వారి కార్యాలయంలో కలిసి దుశ్శాలువాతో సత్కరించారు. ఎక్సైజ్ శాఖ అభివృద్ధితో పాటుగా ప్రభుత్వ ఆలోచనలను ప్రజలకు తెలియజేయాలని సూచించారు. పారదర్శకమైన పనితీరుతో ఉద్యోగ సంఘానికి ప్రత్యేక గుర్తింపు సాధించేలా పని చేయాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్.కుమారేశ్వరన్, ప్రధానకార్యదర్శి బొడపాటి నరసింహులు, ఆర్గనైజింగ్ సెక్రటరీ డి.రాజశేఖర్ గౌడ్, కోశాధికారి శ్రీలత, ఉపాధ్యక్షులు రామ్మోహన్ రెడ్డి, శ్రీనివాస్, బాలయ్య, సంయుక్త కార్యదర్శులు అజయ్ సింగ్, శ్రీధర్ రాయ్, జల్లి రమేశ్, కార్యవర్గ సభ్యులు అరుణకుమారి, చంద్రశేఖర్ రెడ్డి, రేణుక, బి.సుబ్బారావు ఉన్నారు.

## శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పొలంనకు కౌలు వేలం పాటలు



**జగ్గయ్యపేట, జూన్ 18, మేజర్ న్యూస్ :** వేదాద్రి గ్రామములో వేంచేసియున్న శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానముకు సర్వ సంపూర్ణ హక్కు భుక్తములు కలిగిన వేదాద్రి, బండిపాలెం గ్రామములోని కౌలు భూములు '9' బిట్లుకు గాను మొత్తం య. 46.89 సెంట్లుకు ది. 18-06-2025 బుధవారం ఉదయం గం. 10.00 ల నుండి శ్రీ స్వామి వారి దేవాలయ ప్రాంగణములో సిహెచ్. జయప్రకాష్ బాబు, కార్యనిర్వహణాధికారి, శ్రీ రంగనాయక స్వామి వారి దేవస్థానము, జగ్గయ్యపేట వారి పర్యవేక్షణలో సీల్డ్ టెండరు-కం-బహిరంగ వేలం పాటలు నిర్వహించగా '9' బిట్లుకు మొత్తం రు. 2,51,000/- లు (అక్షరాల రెండు లక్షల యాబది ఒక్క వెయ్యి రూపాయిలు మాత్రమే) ఆదాయము వచ్చినది. అదేవిధముగా అదేరోజు ది.18-06-2025 బుధవారం ఉదయం దేవస్థానములో తలనీలాలు ప్రోగుచేసుకొను లైసెన్సు ది. 07-07-2025 నుండి 06-07-2026 వరకు అనగా '1' సంవత్సర కాలపరిమితికి సీల్డు టెండరు-కం-బహిరంగ వేలము పాట, ఇ-టెండరు నిర్వహించగా బహిరంగ వేలముపాట యందు బాపట్ల జిల్లా, చీమకుర్తి గ్రామం,కత్తుల యాదగిరి అనువారు రు. 15,06,000/- లకు హెచ్చుపాట పాడినారు, సదరు లైసెన్సుకు గత సంవత్సరం కన్నా హెచ్చు పాట రు. 3,36,000/- లు పెరిగినది. సీల్డు టెండరు, ఇ-టెండరులో ఎవరు పాల్గొనలేదని దేవస్థాన వంశపారంపర్య ధర్మకర్త డాక్టర్ వెలగపూడి లక్ష్మణఇందిరాదత్తు, దేవస్థాన కార్యనిర్వహణాధికారి కానూరి సురేష్ బాబు తెలియజేశారు.

## ఓర్సు జ్వాలా నివాసంలో ఉప్పలమ్మ కొలుపు పూజలు



**నందిగామ, జూన్ 18, మేజర్ న్యూస్ :** పట్టణం లోని 15 వార్డు లో మున్సిపాలిటీ మాజీ ఛైర్పర్సన్ ఓర్సు లక్ష్మి జ్వాలా నివాసం లో ఏర్పాటు చేసిన ఉప్పలమ్మ కొలుపుల కార్యక్రమం లో నందిగామ మాజీ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు పార్టీ నాయకులతో కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మహమ్మద్ మస్తాన్, ఓర్సు కొండ పలువురు నాయకులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం.. రైతుల ప్రభుత్వం



**కంచికచర్ల, జూన్ 18, మేజర్ న్యూస్ :** మండల పరిషత్ కార్యాలయంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా జిల్లా అధికార యంత్రాంగం, కలెక్టర్ లక్ష్మీ షా, మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి వెంకట సత్యనారాయణ బాబు, వేల్పుల సునీత గ్రామ సర్పంచ్, కూటమి నేతలతో కలిసి వ్యవసాయ ఉపకరణ యంత్రాలను ప్రారంభించిన ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ జిల్లా కార్యక్రమం కంచికచర్లలో జరగటం కలెక్టర్ విచ్చేయడం చాలా సంతోషం.

## సబ్సిడీ వ్యవసాయ ఉపకరణ యంత్రాలు పంపిణీ...

గత ఐదేళ్ల వైసిపి పాలనలో వ్యవస్థలన్నీ నిర్వీర్యం అయిపోయాయి. కూటమి ప్రభుత్వం రాగానే సంవత్సర కాలంలోనే అన్ని వ్యవస్థలను ఒక తాటిపై తీసుకు వస్తున్న ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు కి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి కృతజ్ఞతలు. రాష్ట్రవ్యాప్తంగా మహిళామణులు తల్లికి వందనం నగదు తల్లుల ఖాతాకు జమ కావడంతో చాలా సంతోషంగా ఉన్నారు. చెప్పిన హామీను నెరవేర్చినందుకు రాష్ట్ర మంత్రి నారా లోకేష్ కి ధన్యవాదాలు, ఈ రోజు నుంచి వ్యవసాయ యంత్రాంగాలు సబ్సిడీలు మరల పునరుద్ధరించడంతో రైతన్నలు కూడా సంతోషంగా ఉండబోతున్నారు. సూపర్ సిక్స్ హామీల లో భాగంగా ఈ నెల చివరిలోపు రైతు భరోసా కూడా నెరవేరనుంది. నందిగామలో 67 లక్షల రూపాయల విలువ కలిగిన 126 పరికరాలను 38 లక్షల రూపాయల సబ్సిడీతో రైతన్నలకు అందజేయడం జరిగినది. ఇందులో రోటవేటర్స్,కల్టివేటర్స్ ఆధునిక వ్యవసాయం చేయడానికి అధునాతనంగా డ్రోన్స్ అందజేయడం జరిగినది. దీని ద్వారా స్ప్రే చేసే విధానం దృశ్య రూపంలో రైతన్నలకు చూపించడం జరిగినది. రానున్న రోజులలో వ్యవసాయ క్షేత్రంలో అధునాతన మార్పులు జరిగి అతి తక్కువ సమయంలో ఎక్కువ లబ్ధి చేకూరే విధంగా రైతన్నలకు భరోసాగా కూటమి ప్రభుత్వం చేసే ప్రణాళికలు ఉండబోతున్నాయి దీని ద్వారా రైతన్నలకు లబ్ధి చేకూరానున్నదని ఈ సందర్భంగా తెలియజేశారు.






# కమ్మవారిపాలెంలో వికసిత భారత సంకల్ప సభ





**నందిగామ, జూన్ 18, మేజర్ న్యూస్:** మండలంలోని కమ్మవారిపాలెం గ్రామంలో బుధవారం వికసిత భారత సంకల్ప సభ మండల ప్రధాన కార్యదర్శి నిడమానూరు రాఘవేంద్ర ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా -ఏపీ బిజెపి ఎస్సీ ఎగ్జిక్యూటివ్ నెంబర్ బొడ్డు నాగలక్ష్మి ముఖ్య అతిథిగా నందిగామ అసెంబ్లీ కన్వీనర్ తొర్లికొండ సీతారామయ్య పాల్గొన్నారు.భారతీయ జనతా పార్టీ సభ్యులతో ముందుగా అందరితో యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం బొడ్డు నాగలక్ష్మి మాట్లాడుతూ ప్రధానమంత్రి 11 సంవత్సరాల సేవ సుపరిపాలన పేద ప్రజల కోసం ప్రధానమంత్రి ప్రవేశపెట్టిన అటువంటి పథకాలు ఈ దేశంలో చేసినటువంటి అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు.. సీతారామయ్య అమ్మ పేరుతో మొక్కలు నాటడం, 2047 నాటికి భారతదేశం ప్రథమ స్థానంలో ఉండటానికి మన కర్తవ్యాలు నిర్వర్తిస్తూ దేశానికి సహకరిస్తూ ఉండాలని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో కోకన్వీనర్ చిరుమామిళ్ల శ్రీనివాసరావు కొంగర రమేష్ మునగంటి కామేశ్వరరావు ముక్కపాటి నరసింహారావు గ్రామ పార్టీ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# చదువుకు చేయూత... ఇంటర్ విద్యార్థినికి ప్రోత్సాహం



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** చదువుకు చేయూతనిచ్చే కార్యక్రమం బుధవారం ప్రముఖ న్యాయవాది మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ కార్యాలయంలో జరిగింది.ఇంటర్ విద్యార్థినీ ప్రోత్సహిస్తూ లంకిశెట్టి బాలాజీ ఫ్రెండ్స్ సర్కిల్ ద్వారా 1,58, 000 రూపాయల నగదు అందజేశారు. మచిలీపట్నం లోని భాష్యం హైస్కూల్లో చదివిన చినముత్తేవి శ్రీలక్ష్మి నాగ మృదుల పదవ తరగతిలో 600 మార్కులకు గాను 591 మార్కులు సాధించింది.ప్రస్తుతం మృదుల విజయవాడ చైతన్య కాలేజీలో ఇంటర్మీడియట్ బైపిసి చదువుతుంది. ఇంటర్ మొదటి సంవత్సరంలో 440 మార్కులు గాను 430 మార్కులు సాధించింది. ప్రస్తుతం ఇంటర్ ద్వితీయ సంవత్సరానికి వచ్చిన ఆమెకు లంకి శెట్టి బాలాజీ ఫ్రెండ్ సర్కిల్ ద్వారా లక్షా 58 వేల రూపాయల నగదును బుధవారం సాయంత్రం అందజేశారు.గత ఏడాది ఇదే విద్యార్థినికి లక్షా 35 వేల రూపాయలు నగదు బహుమతిని బాలాజీ ప్రెండ్స్ సర్కిల్ ద్వారా అందచేయడం జరిగింది.ఈ సందర్భంగా న్యాయవాది లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ డాక్టర్ కావాలనే లక్ష్యంతో విద్యనభ్యసిస్తున్న విద్యార్థిని మృదుల ఆశయం చాలా గొప్పదన్నారు.డాక్టర్ గా ఆర్మీలో సేవలందించాలనే ఆమె ఆశయం ఆదర్శనీయమన్నారు. ఆమె చదువుకు పేదరికం ఆటంకం కాకూడదనే ఉద్దేశంతో తమ సర్కిల్ ద్వారా ఈ ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నామన్నారు. రెండేళ్లుగా ఈ సహాయాన్ని అందించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఇందుకు సహకరించిన దాతలకు బాలాజీ ధన్యవాదాలు తెలిపారు.ముఖ్యంగా రిటైర్డ్ అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ శాయన సుశీలరావు తన తల్లిదండ్రుల మీద ఏర్పాటు చేసిన సేవా సమితి ద్వారా విద్యార్థులకు చేస్తున్న సహాయం వెలకట్టలేనిదన్నారు. అదే స్ఫూర్తితో ఈ విద్యార్థికి 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసిన సుశీలరావుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం లంకిశెట్టి బాలాజీ ఫ్రెండ్స్ సర్కిల్ ద్వారా మృదులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో శాయన సుశీలరావు,ఎస్ బి ఐ రిటైర్డ్ ఏ.జీ.ఎల్.ఎస్.ఎస్ వి. డి హనుమంతరావు, ఎల్.సాయిబాబు,సిహెచ్ ఆదినారాయణ,విద్యార్థిని తండ్రి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆముదార్లంక కృష్ణానదీతీరాన జిల్లా సరిహద్దులు నిర్ణయిస్తున్న ఆర్డీవోలు





**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** భౌగోళికంగా గుంటూరు జిల్లాలో అంతర్భాగంగా ఉండే చల్లపల్లి ఆముదార్లంక కృష్ణాతీరాన కృష్ణా.. గుంటూరు జిల్లాల సరిహద్దుల నిర్ణయం నదీతీరంలో ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే చర్యలు తప్పవు ఆర్డీవోలు మండలం ఆముదార్లంక కృష్ణాతీరంలో కృష్ణా.. గుంటూరు జిల్లాల సరిహద్దులను బుధవారం అధికారులు నిర్ణయించారు. ఆముదార్లంక పరిధిలోని రేవులోంచి ఇసుక అక్రమ రవాణా జరుగుతుండగా, ఆముదార్లంక -జువ్వలపాలెం వాసుల నడుమ సరిహద్దుల విషయమై వివాదం నడుస్తోంది. ఈ నేపథ్యంలో కృష్ణా-గుంటూరు జిల్లాల కలెక్టర్ల ఆదేశాల మేరకు రెండు జిల్లాల అధికార యంత్రాంగం రంగంలోకి దిగి సరిహద్దులను నిర్ణయించారు. మచిలీపట్నం ఆర్డీవో స్వాతి, రేపల్లె ఆర్డీవో రామలక్ష్మి నేతృత్వంలో రెవెన్యూ, పోలీసు, సర్వే అధికారులు బుధవారం ఆముదార్లంక వద్ద బౌండరీలు నిర్ణయించారు. రెండు మూడు రోజుల్లో సిమెంటు స్థంభాలు పాతి బోర్డులు సైతం ఏర్పాటుచేస్తామని ఆర్డీవోలు స్వాతి, రామలక్ష్మిలు తెలిపారు. ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఆర్డీవోలు స్వాతి, రామలక్ష్మిలు ఆయా గ్రామస్తులకు స్పష్టం చేశారు. ఆముదార్లంక, జువ్వలపాలెం వాసులు ఇకపై సరిహద్దుల విషయమై గొడవలు పడవద్దనీ, శాంతిభద్రతలకు విఘాతం కలిగించవద్దని సూచించారు. గ్రామాల్లో గ్రామసభలు సైతం నిర్వహిస్తామన్నారు. రీచ్లు లేనప్పటికీ నదీపరీవాహక ప్రాంతాల్లో ఇసుక అక్రమ తవ్వకాలు చేపట్టరాదని స్పష్టం చేశారు. ట్రాక్టర్లు, ఎడ్లబండ్లపై ఇసుక తరలించినా చర్యలు తీసుకుంటామన్నారు. ఇసుక తవ్వకాలపై నిషేధం ఉన్న నేపథ్యంలో ఇసుక కావాలంటే రీచ్ పాయింట్లలోని స్టాక్పాయింట్లలోనే ఇసుక కొనుగోలు చేసుకోవాల్సి ఉంటుందని స్పష్టంచేశారు. తహసీల్దార్లు డి.వనజాక్షి, వెంకటేశ్వర్లు, సీఐలు యువకుమార్, వీరాంజనేయులు, ఎస్ఐ పివిస్వి.సుబ్రహ్మణ్యం, సర్వే అధికారులు దుర్గాప్రసాద్, హర్షవర్ధన్, వల్లీపుష్ప, ఆర్ఎ ఘంటసాల కృష్ణమోహన్, స్థానిక అధికారులు పాల్గొన్నారు.

# యార్లగడ్డ అంకినీడు ప్రసాద్ బహదూర్ కుమారులకు ప్రముఖుల పరామర్శ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఇటీవల కాలం చేసిన చల్లపల్లి రాజా కుమారులు,మాజీ పార్లమెంట్ సభ్యులు శ్రీమంత రాజా యార్లగడ్డ అంకినీడు ప్రసాద్ బహదూర్ కుమారులను శివగంగ టెంపుల్ వద్ద గల వారి గెస్ట్ హౌస్ కి వద్ద. పరామర్శించిన మాజీ రాజ్యసభ సభ్యులు యలమంచిలి శివాజీ, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొనకల నారాయణరావు సోదరులు రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహ కార్యదర్శి కొనకల జగన్నాథరావు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చల్లపల్లి రాజా సమయంలో ఉమ్మడి కృష్ణాజిల్లా ఎంతో సస్యశ్యామలంగా ఉండేదని ఆ రోజుల్లో విద్య కోసం చల్లపల్లి రాజా ఎంతో కృషి చేశారని రాజగారి కోట లో ఎప్పుడు నిత్య అన్నదానంగా ఉండేదని, ఈ సందర్భంగా గుర్తు చేశారు. అదేవిధంగా వారి యొక్క వారసత్వాన్ని వారి కుమారులు శ్రీమంత రాజా యార్లగడ్డ అంకినీడు ప్రసాద్ కొనసాగిస్తూ ఈయన 1967-71సంవత్సరంలో పార్లమెంటుకి 4వ లోక్ సభ సభ్యులుగా ఎన్నికయ్యారని తెలిపారు. అంకినీడు ప్రసాద్ బహదూర్ సమయంలో కూడా విద్యకు ప్రాధాన్యతనిస్తూ పేద బడుగు విద్యార్థులను ప్రోత్సహించారు.

అదేవిధంగా షుగర్ ఫ్యాక్టరీ నిర్మించి యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించారు, 1980 సంవత్సరంలో జనతా పార్టీలో క్రియాశీలకంగా పనిచేసారు. రాష్ట్ర రాజకీయాలలో ఉన్నటువంటి అనేక రాజకీయ ప్రముఖులు అందరు వీరితో సంబంధాలు కలిగి ఉన్నారని తెలిపారు. ఈవిధంగా బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కృషి చేసిన అంకినీడు ప్రసాద్ మృతికి సంతాపం తెలియచేస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో రామ్ మోహన్ రావు, క్లస్టర్ ఇంచార్జి పిప్పళ్ళ కాంత రావు,31వ డివిజన్ ఇంచార్జి సనాక్ నాగులు,37వ డివిజన్ ఇంచార్జి రాయపూడి ప్రసాద్ నీటి సంఘం అధ్యక్షులు వీరవల్లి సాంబశివరావు, బొర్రా నాగరాజు, కొనకళ్ళ నవీన్, రాయన శివ, కాగిత సాయి, చిల్లిముంత ఆంజనేయులు, బెల్లంకొండ మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ కమిటీలు అనుబంధ సంస్థ కమిటీలు త్వరితగతిన ఏర్పాటు చేయండి



**ఎన్నికల పరిశీలకులు, కృష్ణాజిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ**

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** గ్రామ కమిటీలు అనుబంధ సంస్థల కమిటీలను త్వరితగతిన పూర్తి చేసి తెలుగుదేశం పార్టీని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేయాలని పెడన నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు, కృష్ణాజిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ అన్నారు. పెడన నియోజక వర్గ తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో సంస్థాగత ఎన్నికల సందర్భంగా పెడన నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు గోపు సత్యనారాయణ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి ఆదేశాల మేరకు పెడన నియోజక వర్గ శాసన సభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ సూచనను అనుసరించి ప్రతి పంచాయతీలో గ్రామ తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీలు, బుత్ కన్వీనర్, కో- కన్వీనర్, క్లస్టర్ కన్వీనర్,క్లస్టర్ కో- కన్వీనర్ అనుబంధ సంస్థల కమిటీలు కూడా ఏర్పాటు చేసి త్వరితగిన పూర్తి చేయాలని ఎన్నికల పరిశీలకులు గోపు ఆదేశించారు. మండల పరిశీలకులు గా వచ్చినవారు ప్రతి గ్రామంలో టీడీపీ నాయకులతో, కార్య కర్తలతో సమన్వయ సమావేశం ఏర్పాటుచేసి అన్ని కమిటీల ఏర్పాట్లు పూర్తి చేయాలని గోపు అన్నారు. పెడన మండల పార్టీ ప్రెసిడెంట్ శలపాటి వీర ప్రసాద్, గూడూరు మండల పార్టీ ప్రెసిడెంట్ పోతన లక్ష్మీ నరసింహా స్వామి, పెడన టౌన్ పార్టీ అధ్యక్షులు యక్కల శ్యామలయ్య, బంటుమిల్లి మండల పార్టీ అధ్యక్షులు కూనపరెడ్డి వీర బాబు, కృత్తివెన్ను మండల పార్టీ అధ్యక్షులు ఒడుగు తులసి రావు, బంటుమిల్లి మండల పరిశీలకులు కొల్లూరి వెంకటేశ్వర రావు, గూడూరు మండల పరిశీలకులు భానుప్రకాష్, కృతివెన్ను మండల పరిశీలకులు శొంఠి శివ ప్రసాద్, పెడన మండల పరిశీలకులు ఎం. ఆదినారాయణ, పెడన పట్టణ పరిశీలకులు తలశిల స్వర్ణలత, పెడన జడ్పీటీసీ సభ్యులు అర్జా వెంకట నగేష్, బంటుమిల్లి మండల డిసి చైర్మన్ బొర్రా కాశి లు పాల్గొన్నారు.



## సిద్ధార్థ హైస్కూల్లో విద్యార్థులకు యోగా శిక్షణ

**నందిగామ, జూన్ 18, మేజర్ న్యూస్:** విద్యార్థి దశ నుంచే యోగా ను అలవాటు. చేసుకోవాలని యోగ గురూజీ" గాడిపర్తి సీతారామ్ సిద్ధార్థ హై స్కూల్ విద్యార్థులకు చెప్పారు. నందిగామ పట్టణంలో సిద్ధార్థ హై స్కూల్ పాఠశాలలో " యోగాంధ్ర" కార్యక్రమం నిర్వహించారు. యోగాంధ్ర మాసం సందర్భంగా సన్నాహక యోగ శిక్షణ కార్యక్రమాలలో భాగంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం జూన్ 21 అందరూ యోగ చేసేందుకు వీలుగా సన్నాహక యోగ శిక్షణ కార్యక్రమాలలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. స్కూల్ ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మి అధ్వర్యం లో యోగ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా యోగా గురుజి గాడిపర్తి సీతారామారావు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే యోగా ను అలవాటు చేసుకోవాలి. విద్యార్థులకు యోగా ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ప్రతిరోజు అందరు యోగా చేయాలని అన్నారు. వ్యాయామలు, ఆసనాలు, ప్రాణాయామం, ధ్యానం నేర్పించడం జరిగింది. 90 మంది విద్యార్థులు వరకు ఈ యోగ శిక్షణ కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపల్ పి.విజయలక్ష్మి, ఉపాధ్యాయులు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ని మర్యాదపూర్వకంగా కలిసిన శివరాం ప్రసాద్



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్గా బుధవారం నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన టి శివరాం ప్రసాద్ మర్యాదపూర్వకంగా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీని, సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మను కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో కలిసి పుష్పగుచ్చాలు అందజేశారు. ఆయన పశ్చిమగోదావరి పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ గా పనిచేస్తూ ఇటీవల బదిలీపై కృష్ణా జిల్లాకు వచ్చారు.

## యుద్ధప్రాతిపదికన డ్రైనేజీ పనులు పూర్తిచేయాలి



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** వర్షాలు మొదలై వ్యవసాయ పనులు ప్రారంభమైన నేపథ్యంలో డ్రైనేజీ పనులు యుద్ధప్రాతి పదికన పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ డికె. బాలాజీ అధికారులను ఆదేశించారు. బుధవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ 216 జాతీయ రహదారి వెంబడి ప్రయాణిస్తూ మచిలీపట్నం, ఘంటసాల మండలాల్లోని డ్రెయిన్లను చూస్తూ, చల్లపల్లి మండలం లక్ష్మీపురం వద్ద గుండేరు ప్రధాన డ్రెయినేజీని పరిశీలించారు. అధిక వర్షాలు కురిసినపుడు ముంపుతో రైతులు ఇబ్బంది పడకుండా ఉండేందుకు ముందుగానే మురుగు కాల్వల్లోని గుర్రపుడెక్క, తూటుకాడ, కిక్కిస వంటి కలుపును తక్షణం తొలగించాలని సూచించారు. ముందుగా ప్రాధాన్యత కలిగిన సాగునీటి మురుగుకాల్వలకు పనులు పూర్తిచేయాలని, తర్వాత మిగిలిన డ్రెయిన్ల పనులు పూర్తిచేయాలని సూచించారు. డ్రైనేజీ ఈఈ కిరణ్ బాబు, ఏఈ చిరంజీవి, అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## చిరంజీవి సాత్వికను ఆశీర్వదించిన శ్రీనివాసరావు



**కోడూరు మేజర్ న్యూస్ :** కోడూరు గ్రామ దేవత గంగానమ్మ అమ్మవారి ఆలయ ధర్మకర్త కోట యుగంధర్ మనవరాలు చిరంజీవి సాత్విక పుట్టినరోజు వేడుకకు హాజరైన చిన్నారిని కోడూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ జెడ్పిటిసి సభ్యులు బండే శ్రీనివాసరావు ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు,బండే రాఘవ,కోడూరు టౌన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పూతబోయిన శ్రీనివాసరావు, క్లస్టర్ ఇంచార్జ్ కొక్కిలిగడ్డ జాన్ విల్సన్, గోగినేని సోమశేఖర్ రావు,సాగునీటి సంఘం అధ్యక్షులు అప్పికట్ల రవీంద్రబాబు, పిల్లి మల్లికార్జున రావు, మల్లాది ప్రసాద్, సూర్యనారాయణ, ఎలవర్తి కుటుంబ నాగేశ్వరావు తదితరులు చిన్నారిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.



## మంత్రి లోకేష్‌తో పాటు కేంద్ర విద్యాశాఖ మంత్రిని కలిసిన ఎంపీ కేశినేని

**విజయవాడ/న్యూఢిల్లీ, మేజర్ న్యూస్ :** కేంద్ర విద్యాశాఖ మంత్రి దర్మేంద్ర ప్రధాన్ ను ఢిల్లీలోని ఆయన కార్యాలయంలో రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ తో కలిసి విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ బుధవారం కలవటంజరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో జూలై 5 న ఏపీలో నిర్వహించే మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్ కి కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను లోకేష్ తో పాటు కలిసి ఆహ్వానించటం జరిగింది. మంత్రి నారా లోకేష్ అడిగిన వెంటనే ఆగస్ట్ లో విద్యా శాఖ మంత్రుల కాంక్లేవ్ ఏర్పాటు కు ఆంధ్రప్రదేశ్ కు అవకాశం కల్పించిన కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కు ఎంపీ కేశినేని శివనాథ్ ఒక ప్రకటనలో ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎంపీలు శబరి, సానా సతీష్, లావు కృష్ణదేవరాయలు, మాగుంట శ్రీనివాసుల రెడ్డి, బస్తిపాటి నాగరాజు లతో పాటు కేంద్ర, రాష్ట్ర విద్యా శాఖ అధికారులు పాల్గొన్నారు.

## కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రిని కలిసిన ఎంపీ కేశినేని



**విజయవాడ/న్యూఢిల్లీ, మేజర్ న్యూస్ :** కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి చిరాగ్ పాశ్వాన్ ను ఢిల్లీలోని ఆయన కార్యాలయంలో రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ తో కలిసి విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ బుధవారం మర్యాదపూర్వకంగా కలవటంజరిగింది. పండ్లతోటల అభివృద్ధికి అన్నివిధాల అనుకూలమైన వాతావరణం కలిగిన రాయలసీమను హార్టికల్చర్ హబ్ గా తీర్చిదిద్దేందుకు సహకారం అందించాలని కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల మంత్రి చిరాగ్ పాశ్వాన్ కు మంత్రి నారా లోకేష్ విజ్ఞప్తిచేశారు. దీనికి కేంద్రమంత్రి చిరాగ్ పాశ్వాన్ స్పందిస్తూ... ఎపిలో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమ అభివృద్ధికి పూర్తిస్థాయి సహకారం అందిస్తామన్నారు. అంతకు ముందు మంత్రి నారా లోకేష్ కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల మంత్రి చిరాగ్ పాశ్వాన్ నుశాలువాతో సత్కరించి యువగళం పాదయాత్ర అనుభవాలతో రూపొందించిన యువగళం పుస్తకాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు లావు కృష్ణదేవరాయలు, మాగుంట శ్రీనివాసుల రెడ్డి, సానా సతీష్ బాబు, బైరెడ్డి శబరి పాల్గొన్నారు.

## మంత్రి నారా లోకేష్ తో పాటు ఉపరాష్ట్రపతిని కలిసిన ఎంపీ కేశినేని



విజయవాడ/న్యూఢిల్లీ, మేజర్ న్యూస్ : భారత ఉపరాష్ట్రప్రతి జగదీప్ ధన్కర్ ను ఢిల్లీలోని ఆయన నివాసంలో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ తో కలిసి విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ బుధవారం మర్యాదపూర్వకంగా కలవటం జరిగింది. ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్ ను మంత్రి నారా లోకేష్ శాలువాతో సత్కరించి...226 రోజులపాటు 3,132 కి.మీ.ల మేర తాను చేసిన పాదయాత్రలో ఎదురైన అనుభవాలను కళ్లకుకడుతూ రూపొందించిన యువగళం పుస్తకాన్ని అందజేశారు. పాదయాత్ర ద్వారా ఎపి ప్రజల్లో చైతన్యాన్ని నింపిన లోకేష్ ను ఉపరాష్ట్రపతి ధన్కర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎంపీలు లావు కృష్ణదేవరాయలు, మాగుంట శ్రీనివాసుల రెడ్డి, సానా సతీష్ బాబు, బైరెడ్డి శబరి పాల్గొన్నారు.

# యోగా సాధన ఆర్థిక పురోగతికీ మార్గం







**ప్రజల ఆరోగ్యం బాగుంటే పొదుపు పెరుగుతుంది**

**బ్యాంకర్లు యోగ సాధనను విస్తృతంగా ప్రచారం చేయాలి**

**జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, జూన్ 18, మేజర్ న్యూస్ :** యోగాసనాల సాధన ద్వారా సంపూర్ణ ఆరోగ్యం సొంతమవుతుందని.. ఆరోగ్యమే మహాభాగ్యమని, ఆరోగ్యం బాగుంటే అది ఆర్థిక పురోగతికీ విలువైన మార్గమవుతుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. విజయవాడ బీఆర్‌టీఎస్ యోగా స్ట్రీట్‌లో జిల్లా అధికార యంత్రాంగం, విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో బుధవారం జరిగిన యోగాంధ్ర కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ వివిధ బ్యాంకుల అధికారులు, సిబ్బంది, వాసవి ఇంటర్నేషనల్ క్లబ్స్ సభ్యులతో కలిసి యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం బాగుంటే వైద్య ఖర్చుల రూపంలో చేసే వ్యయం తగ్గటం వల్ల వారిలో డబ్బులు పొదుపు చేసే సంస్కృతి పెరుగుతుందని.. అది వ్యక్తి శ్రేయస్సుకు, ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. ఇదే వేదికపై కొన్ని రోజుల కిందట వైద్యులు కూడా యోగా సాధన చేశారని.. వారి ప్రసంగాల్లో సైతం యోగాసనాలు ఆచరించడం ద్వారా అద్భుతమైన ఆరోగ్యం ప్రజలకు లభిస్తుందని తెలిపారన్నారు. యోగ సాధన విశిష్టతపై బ్యాంకర్లు తమ ఖాతాదారులకు, ఉద్యోగులకు, సిబ్బందికి అవగాహన కల్పించాలన్నారు. జీవితంలో ఏం సాధించాలన్నా ఆరోగ్యంగా ఉండటం ముఖ్యమని.. ప్రతిఒక్కరూ తమ రోజువారి జీవితంలో యోగ సాధనకు కొంత సమయం కేటాయించాలన్నారు. యూబీఐ రీజనల్ హెడ్ ఎంవీ తిలక్ మాట్లాడుతూ ఆరోగ్య ఆంధ్ర లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమంలో భాగసమైనందుకు చాలా ఆనందంగా ఉందన్నారు.

కలెక్టర్ సూచన మేరకు బ్యాంకు శాఖలను సందర్శించే ప్రతి ఖాతాదారునికి యోగాసనాల విశిష్టతను తెలియజేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఆరోగ్యంగా జీవించడం కంటే మించిన సంపద లేదన్న విషయాన్ని ప్రతిఒక్కరూ తెలుసుకున్న రోజున యోగా సాధన ప్రతిఒక్కరి జీవితంలో ఒక భాగంగా మారుతుందన్నారు. ఇంటర్నేషనల్ వాసవి క్లబ్ పూర్వపు అధ్యక్షులు వేముల హజరత్తయ్య గుప్తా మాట్లాడుతూ భారతదేశ సాంస్కృతిక, వారసత్వ సంపద అయిన యోగా సాధనను ప్రపంచానికి చేరువచేయడంలో గౌరవ ప్రధాని విజయవంతమయ్యారని.. వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర లక్ష్యాలకు అనుగుణంగా కలెక్టర్ గారి నేతృత్వంలో ఎన్‌టీఆర్ జిల్లా అధికార యంత్రాంగం చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. భారతదేశ జీవన విధానంలో ఒకనాడు యోగాసనాలు చాలా ప్రాముఖ్యత కలిగి ఉండేవన్నారు. భారతీయ సమాజంలో తిరిగి అటువంటి సంస్కృతి నెలకొల్పేందుకు ప్రతిఒక్కరూ సామాజిక బాధ్యతగా కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్‌-ఎల్‌బీసీ సీఎం గౌతమ్ లక్ష్మీనారాయణ, ఎల్‌డీఎం కె.ప్రియాంక, ఎస్‌బీఐ ఆర్‌ఎం శ్రీనివాస్, ఇండియన్ బ్యాంక్ జోనల్ మేనేజర్ రాజేష్, ఏపీజీబీ ఆర్‌ఎం ప్రసాద్, కేడీసీసీ జీఎం రంగబాబు, విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ డి.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.






# డ్రోన్ల వినియోగం రైతులకు ఒక వరం



(మొదటిపేజీ తరువాయి)

డ్రోన్లను సరఫరా చేస్తుందన్నారు. వ్యవసాయంలో డ్రోన్ల వినియోగం వలన చాలా ప్రయోజనాలు ఉన్నాయన్నారు. డ్రోన్ల ద్వారా వ్యవసాయం చేయడం చాలా అనుకూలమైందన్నారు. ఎరువులు గాని, క్రిమిసంహారక మందులు గాని ద్రవరూపం లో డ్రోన్ల ద్వారా చాలా తొందరగా తక్కువ సమయంలో పొలంలో పంటకు వెదజల్ల వచ్చన్నారు. గతంలో రసాయనాలు వెదజల్లాలంటే ఎకరాకు 1000 రూపాయలు ఖర్చవుతుండేదని, నేడు డ్రోన్ల ద్వారా కేవలం 200 రూపాయలు మాత్రమే ఖర్చు అవుతుందన్నారు. ఆ ప్రకారం 80 శాతం ఖర్చు ఆదా అవుతుందన్నారు.జిల్లాలో 32 మంది రైతు సంఘాలకు డ్రోన్లు మంజూరు చేశామని అందులో 15 సంఘాలు ముందుకు వచ్చి పైకం చెల్లించాయని, అందులో రెండు సంఘాలకు నేడు డ్రోన్లు పంపిణీ చేస్తున్నామన్నారు. డ్రోన్ల విలువ 9.80 లక్షలు రూపాయలు అవుతుందని అందులో 80 శాతం ప్రభుత్వం రాయితీ ఇస్తుందన్నారు. రైతులు తమ పొలంలో డ్రోన్ వినియోగించుకున్నాక ఇతర గ్రామాల్లో అవసరాలకు అద్దెకు ఇచ్చుకోవచ్చన్నారు. ఆ ప్రకారం వారికి అదనపు ఆదాయం కూడా లభిస్తుందన్నారు.కూలీలు దొరకడం కష్టమవుతున్న ఇటువంటి సమయంలో ముఖ్యంగా వరి పండించే రైతులకు డ్రోన్లు గొప్ప వరమన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్, సంయుక్త కలెక్టర్ డ్రోన్ గాలిలోకి ఎగిరి ఎలా పని చేస్తాయో ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి మనోహర్ రావు, ఏడి మణిధర్, వ్యవసాయ అధికారి రామ్ కుమార్, హారిక, శ్రీ విఘ్నేశ్వర రైతు సంఘం మెరకనపల్లి రైతు ప్రదీప్, శ్రీ ఆంజనేయ రైతు సంఘం కోసూరు వారి పాలెం రైతు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

### వి-గార్డ్ తన స్టైలిష్ లక్జిక్యూబ్ వాటర్ హీటర్ సిరీస్(శ్రేణి) ఆవిష్కరణతో

# మీ స్మార్ట్ లివింగ్‌ను మరింతగా పెంపొందిస్తుంది






**విజయవాడ, జూన్ 18, మేజర్ న్యూస్ :** భారతదేశంలోని కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ యింకా ఎలక్ట్రికల్స్‌లో అగ్రగామి బ్రాండ్ అయిన వీ-గార్డ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, తన ప్రీమియం లక్జిక్యూబ్ వాటర్ హీటర్ సిరీస్‌ను ప్రారంభించడంతో ఒక వైపు లగ్జరీ, మరోవైపు స్మార్ట్ లివింగ్ల స్థాయిని పెంపొందించింది. అత్యాధునిక సాంకేతికతను సొగసైన డిజైన్‌తో మిళితం చేస్తూ తీర్చి దిద్దబడింది. ఈ సరికొత్త సమూహాసేకరణలో మూడు విలక్షణమైన మోడళ్లు లక్జిక్యూబ్, లక్జిక్యూబ్ డీజీతో పాటు లక్జిక్యూబ్ స్మార్ట్ వున్నాయి.నానాటికీ పెరుగుతున్న వినియోగదారుల ప్రాధాన్యతలకు అనుగుణంగా, సాంకేతికతతో కూడిన గృహ పరిష్కారాల కోసం ఆలోచనాత్మక రీతిలో రూపొందించబడిన మెరుగైన బాత్రూమ్ ఇంటీరియర్స్ కోసం వీ-గార్డ్ వాటర్ హీటింగ్‌లో ఒక కొత్త బెంచ్‌మార్క్‌ను ప్రవేశపెట్టింది. లక్జిక్యూబ్ సిరీస్ సరికొత్తగా తీర్చిదిద్దిన సౌందర్యశాస్త్రానుగుణంగా, మంచి అవగాహనా శక్తితో కార్యాచరణను కలగలిపి, ప్రతిరోజూ చేసే స్నానాలకు ఆహ్లాదభరితమైన, ఆకర్షవంతమైన అనుభవంగా మార్చే స్టైలిష్ అప్‌గ్రేడ్‌ను అందిస్తున్నది.సిక్కింలోని వీ-గార్డ్ వారి అత్యాధునిక సౌకర్యాలలో తయారు చేయబడిన ఈ సిరీస్‌లో అధునాతన థర్మోక్లైన్ టెక్నాలజీ మిళితమై ఉంది - ఇది అధిక సామర్థ్యం గల మిక్సింగ్ మెకానిజం, లోపలికి వచ్చే(ఇన్లెట్) చల్లని నీరు, అప్పటికే అక్కడ వున్న వేడి నీటి పొరను భంగం కలిగించకుండా నిరోధిస్తుంది. వేడి, చల్లటి నీటి మధ్య సరిహద్దులాంటి పదునైన థర్మోక్లైన్‌ను నిర్వహించడం ద్వారా ఆ వ్యవస్థ మనం ఉపయోగించగల వేడి నీటిని 38% వరకు ఎక్కువగా మనకు అందిస్తుంది. ఫలితంగా మెరుగైన శక్తి సామర్థ్యంతో ఎక్కువ కాలం, మనకు సంతృప్తికరమైన స్నానాలు లభిస్తాయి. విలక్షణమైన థర్మోక్లైన్ టెక్నాలజీ నిమిత్తం వీ-గార్డ్ పేటెంట్ కొరకు దాఖలు చేసింది, ఇది ఉత్పాదక ఆవిష్కరణలలో గణనీయమైన ముందడుగును సూచిస్తుంది.ఈ శ్రేణిలో ముందంజలో ఉన్నది లక్జిక్యూబ్ స్మార్ట్, ఇది ప్రస్తుత అనుసంధాన యుగం కోసం రూపొందించబడిన పునర్నిర్మించిన వాటర్ హీటర్. ఎల్‌ఓటీ స్మార్ట్ కనెక్టివిటీతో, వినియోగదారులు ఐఓయస్ యింకా ఆండ్రాయిడ్ ప్లాట్‌ఫామ్‌లలో అందుబాటులో ఉన్న వీ-గార్డ్ స్మార్ట్ యాప్ ద్వారా పరికరాన్ని రిమోట్‌గా నియంత్రిస్తూ, పర్యవేక్షించవచ్చు. ఇది వీ-గార్డ్ మొబైల్ యాప్ ద్వారా సాధారణ వాయిస్ కమాండ్‌ల ద్వారా హ్యాండ్స్-ఫ్రీ(మన చేతులకు పనిలేకుండా) ఆపరేషన్‌ను ఉపయోగిస్తూ అమెజాన్ అలెక్సా యింకా గూగుల్ హోంతో కూడా సజావుగా అనుసంధానించబడుతుంది. అనుభవాన్ని మరింత మెరుగ్గా తీర్చిదిద్దుతుంది లక్స్ గ్లో ప్రో ఇండికేషన్ సిస్టమ్ - ఇది ఒక సొగసైన, డైనమిక్ ఎల్ఈడి శ్రేణి, ఇది యాంబియంట్ మూడ్(పరిసరాలకను గుణంగా వ్యవహరించే) లైటింగ్ దృశ్యమానంతో వేడి యింకా సంసిద్ధతను సమీక్షిస్తుంది. వీ-గార్డ్ స్మార్ట్ యాప్ మల్టీపుల్ (బహుళ) ప్రీసెట్(ముందస్తుగా నిర్దేశించిన) యానిమేషన్ ఎంపికలను కూడా అందిస్తుంది, ఇది వినియోగదారులు సొగసైన డైనమిక్ లైటింగ్ ప్రభావాల మధ్య సులభంగా మారడానికి వీలు కల్పిస్తుంది. ఈ సవివర ఆలోచనాత్మకత, ఇటు సౌలభ్యం, అటు సౌందర్య ఆకర్షణలను జోడిస్తాయి, రోజువారీ వినియోగాన్ని మరింత సహజంగానూ, ఆనందదాయకంగానూ చేస్తాయి.లక్జిక్యూబ్ స్మార్ట్ సౌలభ్యం, భద్రత యింకా సామర్థ్యం కోసం రూపొందించబడిన అనేక అధునాతన లక్షణాలతో కూడా వస్తుంది. వీటిలో మనకు అనుకూలీకరించదగిన షెడ్యూళ్లను, రియల్-టైమ్ ఎనర్జీ మానిటరింగ్, శక్తిని ఆదా చేయడానికి, ప్రయాణ సమయంలో హాలిడే మోడ్ అలాగే భద్రత కోసం చైల్డ్ లాక్ లు ఉన్నాయి. దీని లక్జెసెన్స్ స్వీయ-విశ్లేషణ వ్యవస్థ నమ్మకమైన నిర్వాహణను నిర్ధారిస్తుంది, అయితే ఒక సహజసిద్ధమైన డిజిటల్ డిస్‌ప్లే రియల్-టైమ్(వాస్తవికమైన) కాలానుగుణ మార్పులను అందిస్తుంది.లక్జిక్యూబ్ డిజీ యింకా లక్జిక్యూబ్ మోడల్‌లు మరింత అందుబాటులో ఉన్న ధరల వద్ద స్టైలిష్ తో పాటు అధిక-పనితీరు గల ప్రత్యామ్నాయాలను అందిస్తాయి, ప్రతి వివేకవంతమైన వినియోగదారునికి దీన్ని ఎంచుకునే ఒక అవకాశం ఉందని నిర్ధారిస్తుంది.తట్టుకునే శక్తితో నిర్మించబడింది. ఈ మొత్తం సిరీస్ 0.8 ఎంపిఏ వరకు నీటి పీడనాన్ని తట్టుకునేలా రూపొందించబడింది, ఇది ఎత్తైన అపార్ట్‌మెంట్‌లకు అనువైనదిగా చేస్తుంది. ఇది తుప్పునిరోధక ఏబీయస్ ప్రీమియం బాడీ, అత్యుత్తమ తుప్పు నిరోధకత కోసం టైటానియం ఇన్ఫ్యూజ్డ్ విట్రియస్ ఎనామిల్ కోటెడ్ ట్యాంక్, దీర్ఘకాలిక మన్నికతోపాటు పనితీరు కోసం నికెల్-సుసంపన్నమైన ఇంకోలాయ్ 800 హీటింగ్ ఎలిమెంట్‌ను కలిగి ఉంది.

ఈ ఆవిష్కరణ సందర్భంగా వీ -గార్డ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ మిథున్ చిట్టిలపిల్లి మాట్లాడుతూ, “లక్జిక్యూబ్ ప్రారంభంతో, వీ -గార్డ్ కేవలం ఒక ఉత్పత్తి కంటే కూడా అదనంగా అందించడం ద్వారా ఆధునిక జీవనాన్ని పునర్నిర్వచించుకుంటోందిమేము ఉన్నతమైన జీవనశైలిని అందిస్తున్నాము. వినియోగదారులు తమ ఇళ్లలో వేడి నీటిని అనుభవించే విధానాన్ని మార్చడానికి లక్జిక్యూబ్ స్మార్ట్ చక్కదనం, తెలివితేటలతో పాటు పనితీరును సజావుగా మిళితం చేస్తుంది. ఈ కొత్త శ్రేణి ఆవిష్కరణ వినియోగదారు-కేంద్రీకృత డిజైన్ పట్ల వీ -గార్డ్ యొక్క అచంచలమైన నిబద్ధతను ప్రతిబింబిస్తుంది, ఇది తెలివైన, మరింత సౌకర్యవంతమైన రేపటికి మార్గం సుగమం చేస్తుంది.” అన్నారు.వీ -గార్డ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ డైరెక్టర్ & సీఓఓ రామచంద్రన్. వి ఇలా అన్నారు: “రాబోయే సీజన్‌కు ముందే దక్షిణాది మార్కెట్‌లోకి మా తాజా ఆవిష్కరణ - లక్జిక్యూబ్ వాటర్ హీటర్ సిరీస్‌ను పరిచయం చేయడానికి మేము సంతోషిస్తున్నాము. దక్షిణ భారతదేశంలో రుతుపవనాలు సమీపిస్తున్నందున, ఈ వ్యూహాత్మక ప్రయోగం ప్రీమియం వాటర్ హీటింగ్ సొల్యూషన్‌ల కోసం ఊహించిన డిమాండ్‌ను పరిష్కరించడం లక్ష్యంగా పెట్టుకుంది. అభివృద్ధి చెందుతున్న ఆధునిక భారతీయ వినియోగదారుల అవసరాలను, ఆకాంక్షలను తీర్చడానికి లక్జిక్యూబ్ సిరీస్ రూపొందించబడింది. ఇది మా విలువైన వినియోగదారులతో బలంగా ప్రతిధ్వనిస్తుందని మేము విశ్వసిస్తున్నాము.”లక్జిక్యూబ్ శ్రేణి 5-స్టార్ బిఈఈ ఎనర్జీ రేటింగ్‌ను కలిగి ఉంది, దీనికి భారతదేశంలో ఇంధన సామర్థ్యం కోసం యింకా అమ్మకాల తర్వాత బలమైన హామీ విషయమై అత్యున్నత సర్టిఫికేషన్ (ధృవీకరణ)తో మద్దతు ఇవ్వబడింది: 3 సంవత్సరాల ఉత్పాదక వారంటీ, హీటింగ్ ఎలిమెంట్‌పై 4 సంవత్సరాల వారంటీ యింకా లోపలి ట్యాంక్‌పై 10 సంవత్సరాల వారంటీ - దీర్ఘకాలిక మనశ్శాంతిని నిర్ధారిస్తుంది.లక్జిక్యూబ్ శ్రేణి ఇప్పుడు దక్షిణ భారతదేశంలోని వీ-గార్డ్ యొక్క అధీకృత డీలర్లు యింకా రిటైల్ అవుట్‌లెట్‌లలో అందుబాటులో ఉంది. సామర్థ్యం యింకా పరీక్షించే పరిస్థితుల ఆధారంగా శాతపరిమాణం మారుతుంది.



## ఘనంగా జలయోగ కార్యక్రమాలు

**నాగాయలంక, మేజర్ న్యూస్ :** మండలంలోని నాగాయలంక గ్రామంలోని కృష్ణానది ఒడ్డున ఉన్న పుష్కర్ ఘాట్ సమీపంలో మండల రెవెన్యూ అధికారి గారైన హరినాథ్ బాబు పర్యవేక్షణలో జలయోగ కార్యక్రమములు నీటి పైన తెలియాడు శ్వాశ బిగించి వేయు ఆసనములు వేయుట మొదలగు విన్యాసా



లు సమీప ప్రాంత నివాసస్తులు చుట్టుప్రక్కల గ్రామస్తులు, ఇతర జిల్లాల నుండి వచ్చిన ధ్యాన గురువులు పాల్గొన్నారు. ఈకార్యక్రమంనకు క్రిష్ణాజిల్లా కలెక్టర్ జాయింట్ కలక్టర్. జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలిస్ రెవిన్యూ డెవలప్ మెంట్ ఆఫిసర్ ఫిషరీస్ డిపార్ట్మెంట్ ఆఫీసర్, మన అవనిగడ్డ నియోజకవర్గ శాశన సభ్యులు మండలి బుద్ద ప్రసాద కుటుంబ సమేతముగా వచ్చి కార్యక్రమము చూచి విక్షించినారు ముందుగా కృష్ణా జిల్లా కలక్టర్, జాయింట్ కలెక్టర్ యస్పీ, ఎమ్మెల్యే బెలున్లు ఎగరవేసి కార్యక్రమమును ప్రారంభించినారు. కార్యక్రమములో స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొనుట జరిగినది.

## ఎన్టీఆర్, కృష్ణ డా.బి. ఆర్ అంబేద్కర్ గురుకులాల్లో 6,7,8,9 వ తరగతుల్లో మిగిలిన సీట్లకు దరఖాస్తులు ఆహ్వానం

**విజయవాడ, జూన్ 18, మేజర్ న్యూస్ :** కృష్ణ, ఎన్టీఆర్ డా.బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో 6,7,8,9 వ తరగతుల్లో మిగిలిన సీట్ల అడ్మిషన్ల కోసం ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నాం. రేపటి నుంచి ఆయా పాఠశాలల్లో ఈ ధరఖాస్తులు స్వీకరిస్తారు. ధరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు (25 జూన్ 2025 ) పరీక్ష నిర్వహించడం జరుగుతుంది. పరీక్ష కేంద్రం మరల తెలియపరిచేదం అని, ఎస్సి, ఎస్టీ, బీసీ వెనుకబడిన వర్గాల విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి, అని జిల్లా సమన్వయ అధికారి ఒక ప్రకటనలో తెలియజేసారు

# ఫుల్లీ లోడెడ్ 5జీ ఎంటర్టైన్మెంట్ కోసం ఐక్యూ జెడ్10 లైట్ 5జీ ఆవిష్కరణ

### అతి పెద్ద 6000 ఎంఏహెచ్ బ్యాటరీతో..


### జూన్ 25 నుంచి అమెజాన్, ఐక్యూ ఈ స్టోర్లలో లభ్యం

**విజయవాడ, జూన్ 18, మేజర్ న్యూస్ :** హై పెర్‌ఫార్మెన్స్ స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ ఐక్యూ ఫుల్లీ లోడెడ్ 5జీ ఎంటర్టైన్మెంట్ కోసం జెడ్10 లైట్ 5జీని ఆవిష్కరించింది. ఈ సందర్భంగా ఐక్యూ సీఈఓ నిపున్ మార్యా మాట్లాడుతూ కాలేజీ విద్యార్థులకు, 5జీ అప్‌గ్రేడ్ కావాలనుకునే వినియోగదారుల కోసం ప్రత్యేకంగా దీనిని రూపొందించామని తెలిపారు. ఈ ఫోన్ వీడియోలు చూసేందుకు, ఆన్‌లైన్ క్లాసులు వినేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఫంక్షనల్ ఫీచర్లు, స్టైలిష్ డిజైన్తో ఆకట్టుకుంటుందన్నారు. ఈ ఫోన్‌కు అతిపెద్ద 6000 ఎంఏహెచ్ బ్యాటరీ ఉండడం విశేషం అన్నారు. మీడియా టెక్ డైమన్సిటీ 6300 5జీ ప్రాసెసర్, స్మూత్ 5జీ కనెక్టివిటీ, ఐపీ64 డస్ట్, వాటర్ రెసిస్టెన్స్ వంటివి విశ్వసనీయ డివైస్‌గా నిలిపాయన్నారు. 4జీబీ, 128జీబీ వేరియంట్ రూ.9,999 (నెట్ ధర రూ.9,499), 6జీబీ 128జీబీ వేరియంట్ రూ.10,999 (నెట్ ధర రూ.10,499), 8జీబీ 256జీబీ వేరియంట్ రూ.12,999 (నెట్ ధర




రూ.12,499) ఉన్నాయన్నారు. ఈ పోన్ సైబర్ గ్రీన్, టైటానియం బ్లూ రంగులలో కలదన్నారు. జూన్ 25వ తేదీ నుంచి ఐక్యూ ఈస్టోర్, అమెజాన్.ఇన్ లో లభ్యం కానున్నాయన్నారు. ఎస్‌బీఐ క్రెడిట్/డెబిట్ కార్డుతో కొనుగోలు చేసిన వినియోగదారులకు రూ.500 తక్షణ డిస్కౌంట్ లభిస్తుందన్నారు. భారతీయ యువత జీవనశైలిని మెరుగుగా అర్థం చేసుకునే ఫోన్ కావాలనుకున్నామన్నారు. బింజ్-వాచ్, సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండడం వంటి అవసరాలకు అనుగుణంగా ఇది రూపొందించామన్నారు. ఈ సందర్భంగా అమెజాన్ ఇండియా స్మార్ట్‌ఫోన్స్, యాక్సెసరీస్ విభాగం ప్రతినిధి తన్మయ్ షా మాట్లాడుతూ అమెజాన్ లో 5జీ స్మార్ట్‌ఫోన్ల జాబితాలో ఐక్యూ జెడ్10 లైట్ 5జీని చేర్చడం ఆనందంగా ఉందన్నారు. గతంలో బడ్జెట్ 5జీ విభాగంలో బెస్ట్ సెల్లర్‌గా నిలిచిన ఐక్యూ జెడ్9 లైట్ 5జీ లెగసీని ముందుకు తీసుకెళ్తుందన్నారు. ఈ ఫోన్‌ను ప్రత్యేకంగా రోజంతా వినోదం కోరుకునే వినియోగదారుల కోసం రూపొందించామన్నారు. చౌకగా మంచి పనితీరు కోరుకునే వినియోగదారుల ఆశలను నెరవేర్చగల సామర్థ్యం దీనిలో ఉందన్నారు. ఆకర్షణీయమైన ఆఫర్లు కలవన్నారు.

# చిట్టూర్పులో కొరమేను చేపల సాగు అభినందనీయం



## మహిళల ఆర్థిక స్వాలంబనే ప్రభుత్వ ధ్యేయం

## ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

## రూ.4, 41 లక్షలతో ఆక్వా కనెక్ట్ ప్లాంట్ ఏర్పాటు

**ఘంటసాల, మేజర్ న్యూస్:** మహిళల ఆర్థిక స్వాలంబనే ప్రభుత్వ ధ్యేయమని స్థానిక శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ బుధవారం పేర్కొన్నారు. ఘంటసాల మండలం చిట్టూర్పు శివారు చాట్రగడ్డ వాని ఎస్సీ కాలనీలో డ్వాక్రా మహిళ కొడాలి వెంకటలక్ష్మి నూతనంగా ఏర్పాటు చేసిన కొరమేను చేపల ఉత్పత్తి ప్లాంటును ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. రాంకి ఫౌండేషన్ సీఎస్ఆర్ మేనేజర్ చాట్రగడ్డ మహేంద్రబాబు విజ్ఞప్తి మేరకు ఫౌండేషన్ ప్రెసిడెంట్ ఎంవీ రామిరెడ్డి తమ సంస్థ సీఎస్ఆర్ నిధులు రూ.4,41,000/- లక్షలతో ఉదయ్ ఆక్వా కనెక్ట్ సంస్థ సాంకేతిక సహకారంతో ఈ ప్లాంట్ ఏర్పాటు చేశారు. రాంకీ ఫౌండేషన్ ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ మత్స్య రంగంతోనే రాష్ట్రం మొదటి స్థానంలో నిలుస్తోందన్నారు. గ్రామీణ ప్రాంత రైతులు, డ్వాక్రా మహిళలు కేవలం పది - పదిహేను సెంట్లలో ఏర్పాటు చేసుకునేందుకు అనువుగా ఉన్న ఈ సర్క్యులేటరీ ఆక్వా కల్చర్ సిస్టం ద్వారా కొరమేను చేప సాగు ద్వారా ఆర్థిక పురోభివృద్ధి సాధించాలని పిలుపునిచ్చారు. రాంకీ ఫౌండేషన్ అధ్యక్షులు ఎంవీ రామిరెడ్డి మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా చినముత్తేవిలో చిట్టూరి కస్తూరిబాయ్, చిట్టూర్పులో కొడాలి వెంకటలక్ష్మిలకు కొరమేను ఉత్పత్తి ప్లాంట్ ఏర్పాటుకు రూ.4,41,000లు చొప్పున ఆర్థిక సహకారం అందించినట్లు తెలిపారు. ఉదయ్ ఆక్వా కనెక్ట్స్ ఎండీ ఉదయ్ కిషన్ మాట్లాడుతూ కొరమేను సాగు చేపట్టే ఆసక్తి ఉన్న వారికి తమ సంస్థ అందించే సహకారం, మార్కెట్ అవకాశాలు వివరించారు. ముందుగా చిట్టూర్పులో పట్టాభి మెమోరియల్ సహకారంతో పుట్ట గొడుగుల ఉత్పత్తి శిక్షణ కేంద్రాన్ని ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ప్రారంభించారు. పట్టాభి మెమోరియల్ ప్రతినిధి డాక్టర్ స్వర్ణశ్రీ, టీడీపీ మండల అధ్యక్షులు తుమ్మల చౌదరి బాబు, సీనియర్ నాయకులు పరుచూరి సుభాష్ చంద్రబోస్, జడ్పీ మాజీ ఉపాధ్యక్షులు గొర్రెపాటి వెంకట రామకృష్ణ, సర్పంచ్ గూడపాటి వెంకటేశ్వరరావు, నీటి సంఘం అధ్యక్షులు దాసరి సతీష్ బాబు, డీ.ఆర్.డీ.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ హరహరనాథ్, ఎంపీటీసీ సభ్యులు తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్నా), రాంకీ ఫౌండేషన్ సీఎస్ఆర్ మేనేజర్ చాట్రగడ్డ మహేంద్రబాబు, టీడీపీ ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు దిరిశం వెంకట్రావ్, నాయకులు గుత్తికొండ వరప్రసాద్, సుగ్గన పవన్ కుమార్, పాటిబండ్ల నరేష్, చాట్రగడ్డ నాంచారయ్య, ఏపీఎం టీ.శ్రీనివాసరావు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

# పామర్రులో జాబ్ మేళా.....

## పెద్ద సంఖ్యలో తరలివచ్చిన వచ్చిన నిరుద్యోగులు







**పామర్రు జూన్ 18 మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, పామర్రు నియోజకవర్గ శాసనసభ్యుల వర్ల కుమార్ రాజా ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు బుధవారం పామర్రు లోని ఆరేపల్లి కళ్యాణ మండపంలో జాబ్ మేళా నిర్వహించారు. జిల్లా ఉపాధి అధికారి డి.విక్టర్ బాబు, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి డా.పి.నరేష్ కుమార్ ఈ జాబ్ మేళా కు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఈ జాబ్ మేళాలో హెటిరో ల్యాబ్స్ లిమిటెడ్, ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, ముక్కు ఫైనాన్షియల్ కన్సల్టింగ్ లిమిటెడ్, బజాజ్ ఫిన్సర్వ్ లిమిటెడ్, టాటా క్యాపిటల్, కురాకు ఫైనాన్సియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, వరుణ్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్, అపోలో ఫార్మసి, శ్రీ సాయి గణేష్ మెడికల్స్, పేటిఎమ్ వంటి ప్రముఖ కంపెనీల ప్రతినిధులు పాల్గొని ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ జాబ్ మేళాలో 275 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరు కాగా, వారిలో 128 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారని, మరో 39 మంది పై స్థాయి ఇంటర్వ్యూలకు ఎంపికయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పామర్రు నియోజకవర్గ ఇన్చార్జి తాడిశెట్టి నరేష్, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కుదరవల్లి ప్రవీణ్ చంద్ర, పామర్రు డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ కొసరాజు వెంకటేశ్వరరావు, ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా సోదరుడు చైతన్య, పార్టీ నాయకులు చాట్ల రమేష్, నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా ప్లేస్మెంట్ అధికారి తుర్లపాటి, నైపుణ్య అభివృద్ధి సంస్థ సిబ్బంది టి.గుణరంజన్, వై.చంద్రశేఖర్, డి.రాహుల్, సిహెచ్.రాజేష్, ఎమ్. కావ్య, ఎన్.నాగాంజనేయులు, టి.మనోజ్, పి.శేషుబాబు, ఆర్.ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రసాయనిక మందుల వినియోగాన్ని తగ్గించండి






## పచ్చిరొట్ట పైర్ల వినియోగం ద్వారా భూసారాన్ని కాపాడుకోండి

## పొలం పిలుస్తోంది.. కార్యక్రమంలో రైతులకు వ్యవసాయ అధికారులు సూచనలు

**పామర్రు జూన్ 18 మేజర్ న్యూస్ :** ప్రస్తుత కాలంలో రైతులు అధిక మోతాదులో రసాయన మందుల వినియోగించడం ద్వారా నేల కలుషితం అవుతోందని, భూసారాన్ని కాపాడుకోవడానికి పచ్చ రొట్ట ఎరువుల వినియోగం చేపట్టాలని, భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువుల యాజమాన్యం చేపట్టాలని వ్యవసాయ శాఖ జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ శాఖ జిల్లా సంయుక్త సంచాలకులు జ్యోతి రమణి రైతులకు సూచించారు. మండల పరిధిలోని కనుమూరు, కురుమద్దాలి గ్రామాలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జ్యోతి రమణి రైతులకు పలు సూచనలను అందించారు. అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రం సస్యరక్షణ శాస్త్రవేత్త డా. రేవతి మాట్లాడుతూ అధిక మోతాదులో పురుగు, తెగుళ్ల మందులను వినియోగించడం తగ్గించుకుని అవశేష రహిత పంట ఉత్పత్తులను పొందాలని కోరారు. నారు పోసుకునే ముందు కచ్చితంగా విత్తన శుద్ధి చేసుకోవాలని, తద్వారా తెగుళ్ల ఉధృతి కొంత వరకు తగ్గించవచ్చునని వివరించారు. వరిలో ఆశించే చీడ పీడల యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. జిల్లా వనరుల కేంద్రం ఏడిఏ శ్రీనివాస్ ఎలుకల యాజమాన్యం పై రైతులకు అవగాహన కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందిస్తున్న వివిధ పథకాలను మండల వ్యవసాయ అధికారిణి శివ నాగరాణి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారిణి పద్మజ, గ్రామ వ్యవసాయ సహాయకులు శ్రావణి, పావని, పలువురు రైతులు పాల్గొన్నారు.




## శేరీకల్వపూడి "పొలం పిలుస్తుంది"

**గుడ్లవల్లేరు జూన్ 18 మేజర్ న్యూస్ :** గుడ్లవల్లేరు మండలం శేరికల్వపూడి గ్రామంలో బుధవారం రైతు సేవ కేంద్రం యందు వ్యవసాయ శాఖ, కృషి విజ్ఞాన కేంద్రం ఘంటసాల, పశుసంవర్ధక శాఖలు సంయుక్తంగా "పొలం పిలుస్తుంది" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్త డాక్టర్ బి. నవీన్ మాట్లాడుతూ మండల రైతులకు సార్వ సాగుకు వరి అనుకూల రకాలను సూచించారు. అంతేకాకుండా వరి నారుమడి యాజమాన్యంపై, రైతులకు కలుపు, చీడపీడల గురించి అవగాహన కలిగించారు. వరి నారుమడిలో అవసరం మేరకు ఒక కేజీ పొటాష్ ఎరువు, జింక్ సల్ఫేట్ రెండు గ్రాములు ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని, అంతేకాకుండా నారుమడిలో ఐదు సెంట్లు నారు మడికు కర్బో ఫ్యూరాన్ గుళికలు 120 గ్రాములు ఇసుకలో కలిపి నీళ్లు తీసి చల్లవలసిందిగా సూచించారు. కార్యక్రమంలో ఏఓ సునీల్, రైతులు పాల్గొన్నారు.

## హనుమంతపురంలో రైతులకు కౌలు కార్డుల పంపిణీ



**పమిడిముక్కల జూన్ 18 మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని హనుమంతపురం గ్రామంలో బుధవారం కౌలు రైతులకు కౌలు కార్డులు పంపిణీ చేశారు. ఆ గ్రామ వీఆర్ ఓ పి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ లింగమనేని బాబురావు, తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు బొల్లా మల్లికార్జున రావు, కార్యదర్శి కొల్లూరు జయచంద్, బూత్ కన్వీనర్ ఇంటూరి రమేష్, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, కౌలు రైతులు పాల్గొన్నారు.

## కొల్లూరి శ్రీలక్ష్మికు పలువురి అభినందనలు



**నందిగామ, జూన్ 18, మేజర్ న్యూస్:** కమ్మ సంఘం వారి ఆధ్వర్యం లో కొల్లూరు వెంకటేశ్వరరావు కుమార్తె శ్రీలక్ష్మి నీట్‌లో 412 ర్యాంక్ సంపాదించిన సందర్భంగా సంఘం తరుపున ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా వాసిరెడ్డి ప్రసాద్ మాట్లాడుతూ మన కమ్మ బిడ్డ నిట్ ర్యాంక్ సంపాదించుట చాలా గర్వంగా ఉందని ఈ పాప ఇంకా ఉన్నత చదుల కోసం అందరం సహకరిద్దాం అని కోరారు ఈ కార్యక్రమం లో సభ్యులు పాలేటీ సతీష్,కొండూరు వెంకట్రావు ఎర్రంరెడ్డి బాబురావు వేపూరి నాగేశ్వరరావు, కంసాని మోహన్ తదితరులు పాల్గొన్నారు

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు **ఎన్.వెంకట్,** ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999